# ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 40 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 23 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## బీఆర్ఎస్ ఫ్యామిలీలో
# భగ్గుమన్న విభేదాలు


**పార్టీలో పనితీరుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర అసహనం**

**బిజెపికి చేరువుతున్న తీరును తప్పు పట్టిన కవిత**

**పార్టీలో ఎవరికీ అందనంత దూరంగా కెసిఆర్ తీరు**

**పార్టీ రజతోత్సవ సభలో సీనియర్లకు దక్కని ప్రాధాన్యం**

**కెసిఆర్‌ను ప్రశ్నిస్తూ..లేఖను సంధించిన తనయ**





హైదరాబాద్, మే 22 (ప్రభాత ఉదయం): బిఆర్ఎస్ ఫ్యామిలీలో విభేదాలు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు పదపదే చేస్తున్న ఆరోపణలు నిజం చేస్తూ కవిత రాసిన లేఖతో బటటబయలు అయ్యింది. దీంతో ఇప్పుడు బిఆర్ఎస్‌లో ఏం జరుగుతోందన్న వాదన జరుగుతోంది. తాజాగా తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీలో సంచలన పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధినేత, తన తండ్రి కేసీఆర్ తీరుపట్ల ఎమ్మెల్సీ కవిత ధిక్కార స్వరం వినిపించారు. పార్టీ తీరుపై నేరుగా కేసీఆర్‌కే ప్రశ్నలు సంధించారు. తన సందేహాలను వ్యక్తం చేస్తూ గురువారం నాడు కేసీఆర్‌కు సంచలన లేఖ రాశారు. ఈ లేఖలో బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ వ్యవహారాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. ఇంకా ఈ లేఖలో ఆమె కేసీఆర్‌కు ఎలాంటి ప్రశ్నలు సంధించారనే వివరాలను చూస్తే, పార్టీ తీరుపట్ల ఆమె అసమనంగా ఉన్నట్లు తెలుస్తోంది. బిజెపితో అంటకాగేలా వ్యవహారాలు ఉన్నాయని ఆమె భావిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ నిర్ణయాలు, వ్యవహారాల పై సూటిగా ప్రశ్నలు సంధిస్తూ పార్టీ అధినేత కేసీఆర్‌కు ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. పార్టీ లీడర్స్‌కి యాక్సెస్ ఇవ్వడం లేదంటూ కవిత తన లేఖలో ఆరోపించారు. మై డియర్ డాడీ అంటూ కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత.. బీజేపీతో బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరుపై తన సందేహాలను వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తు అంశంపై సిల్వర్ జూబ్లీ సభలో కూడా క్లారిటీ ఇవ్వలేదన్నారు. బీజేపీ మీద రెండు నిమిషాలే మాట్లాడారని.. ..మిగతా 2లో

## కాళేశ్వరం కమిషన్ వ్యవహారం
# మరోమారు కెసిఆర్‌తో హరీష్ మంతనాలు



గజ్వేల్,మే 22 (ప్రభాత ఉదయం): కాళేశ్వరం కమిషన్ నోటీసులపై మామ-అల్లుడు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. కెసిఆర్‌తో ఫామ్‌హౌజ్‌లో భేటీ అయిన హరీష్ రావు సుదీర్ఘ చర్చలు జరిపారు. నోటీసులకు ఎలా స్పందించాలన్న అంశంపై ఇరువురు మంతనాలు జరిపారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, కమిషన్ ముందు కేసీఆర్, హరీష్‌రావులు విచారణకు హాజరవుతారా? లేదా ఆరోగ్యం సరిగా లేదు.. రాలేమని తప్పించుకుంటారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కమిషన్ ముందు హాజరు కావాలని, నిజాయితీ నిరూపించుకోవాలని మంత్రులు , కాంగ్రెస్ నేతలు డిమాండ చేస్తున్నారు. జూన్ 5న కెసిఆర్ హాజరు కావాల్సి ఉంది. కాళేశ్వరం నిర్మాణం వ్యవహారంలో నిజాలను నిగ్గు తేల్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన రాష్ట్ర స్థాయి అధికారులందరినీ ..మిగతా 2లో



## రాష్ట్రంలో అందుబాటులోకి
# 3 అమృత్ భారత్ స్టేషన్లు

**వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని**

**దేశవ్యాప్తంగా 103 అమృత్ భారత్ స్టేషన్లు ప్రారంభం**

**వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ**

**బేగంపేట, కరీంనగర్, వరంగల్ అమృత్ భారత్ స్టేషన్లు ప్రారంభం**

న్యూఢిల్లీ, మే 22 (ప్రభాత ఉదయం): అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు, అత్యాధునిక సౌకర్యాలతో రైల్వే స్టేషన్లను కేంద్ర ప్రభుత్వం 'అమృత్ భారత్ స్టేషన్ల' పేరుతో పునరాభివృద్ధి చేస్తోంది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వచ్చే 30-40 ఏళ్లు ప్రయాణికుల అవసరాలకు సరిపడేలా తీర్చిదిద్దుతోంది. రాష్ట్రంలో 40 రైల్వేస్టేషన్లలో దాదాపు రూ.2 వేల 750 కోట్లతో పునరాభివృద్ధి పనులు సాగుతున్నాయి. ఇప్పటికే పనులు పూర్తైన బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లను ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రైల్వే స్టేషన్ల ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 40 స్టేషన్లలో రూ.750 కోట్లతో : దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన రైల్వే వ్యవస్థ ఆధునికీకరణకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పెద్ద పీట వేస్తున్నారు. 11 ఏళ్లలో గణనీయమైన మార్పులు రాగా, భవిష్యత్ అవసరాలే లక్ష్యంగా అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. రైల్వేలలో జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో రైల్వేస్టేషన్ల పునరాభివృద్ధి ఒకటి. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ.లక్ష కోట్ల అంచనా వ్యయంతో దేశవ్యాప్తంగా 1300కు పైగా రైల్వేస్టేషన్లలో పునరాభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోదీ 2023 ఆగస్టులో ప్రారంభించారు. రాబోయే 30-40 ఏళ్ల వరకు ప్రయాణికుల అవసరాలను తీర్చేలా ఆయా రైల్వేస్టేషన్లను సిద్ధం చేయనున్నారు. ఇందులో తెలంగాణలోనూ 40 రైల్వేస్టేషన్లలో ..మిగతా 2లో

## ప్రభుత్వ పథకాలకు
# చేయూతనివ్వండి

**రాజీవ్ యువ వికాసానికి రుణాలు అందించాలి**

**బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి**




హైదరాబాద్, మే 22 (ప్రభాత ఉదయం): రాజీవ్ యువ వికాసం పథకం కింద జూన్ 2వ తేదీన ఐదు లక్షల మంది యువతకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్న లక్ష్యాన్ని సమయానికి సాధించేందుకు బ్యాంకర్ల సహకారం అవసరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవడం ముఖ్యమని అన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థ ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే ..మిగతా 2లో



# మూడు రోజుల పాటు వర్షాలు

**వేగంగా కదులుతున్న నైరుతి రుతుపవనాలు -**

**3-4 రోజుల్లో కేరళ తీరాన్ని తాకనున్న నైరుతి రుతుపవనాలు**

**ఉత్తర కర్ణాటక, గోవా మీదుగా కోస్తాంధ్ర వరకూ ఉపరితల ఆవర్తనం**

**మూడు రోజుల పాటు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో జల్లులు**

హైదరాబాద్, మే 22 (ప్రభాత ఉదయం): అత్యంత క్రియాశీలకంగా ఉన్న నైరుతి రుతుపవనాలు వేగంగా భారత భూభాగంవైపు కదులుతున్నాయి. మరో 3-4 రోజుల్లోనే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశముందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. ప్రస్తుతం ఇవి దక్షిణ అరేబియా సముద్రంలోని మాల్దీవుల వరకూ విస్తరించాయని ఐఎండీ స్పష్టం చేస్తోంది. ఇవి మరింత వేగంగా విస్తరించేందుకు అనుకూలమైన పరిస్థితులు నెలకొన్నట్టు ఐఎండీ తెలిపింది. మరోవైపు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. క్రియాశీలకంగా మారిన నైరుతి రుతుపవనాలు అంతే వేగంగా భారత భూభాగాన్ని తాకనున్నాయి. మరో మూడు నాలుగు రోజుల్లోనే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకుతాయని ..మిగతా 2లో



## ఈడీ అన్ని లిమిట్స్
# దాటుతోంది

**పెడరల్ నిర్మాణాన్ని మొత్తం ఉల్లంఘిస్తోంది**

**ఈడీపై సుప్రీం కోర్టు ఘాటు వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ, మే 22 (ప్రభాత ఉదయం): కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్- ఈడీపై గురువారం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈడీ అన్ని పరిమితులు దాటుతోందని ఘాటుగా వ్యాఖ్యానించింది. దేశ సమాఖ్య నిర్మాణాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తోందని మండిపడింది. తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్- TASMACపై దర్యాప్తు, దాడులను నిలిపివేస్తూ ఈ మేరకు వ్యాఖ్యానించింది.

TASMACకు సంబంధించిన పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, జస్టిస్ ఏజీ మసిహ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. TASMAC తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. TASMAC మద్యం దుకాణాలను ఇచ్చే కార్పొరేషన్ అని తెలిపారు. ఈ దుకాణాలను ఇచ్చిన వారిలో కొందరు నగదు తీసుకుంటున్నట్లు తేలిందని చెప్పారు. ఈ ..మిగతా 2లో



## ప్రభుత్వ పథకాలకు
# చేయూతనివ్వండి

మొదటి పేజీ తరువాయి...

సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఐదు లక్షల యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రూ.6,250 కోట్లు సబ్సిడీతో ఈ పథకం అమలు చేస్తున్నట్టు తెలిపారు. యువతను ఉత్పత్తి రంగంలోకి తీసుకువచ్చి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తోడ్పడేలా పథకం రూపొందించామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం సజావుగా అమలవడానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక నోడల్ అధికారి నియమించి సమన్వయం చేయాలని పిలుపునిచ్చారు. పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రత్యేకంగా ఉద్యానవన పంటలకు ప్రోత్సాహకాలు అందిస్తోందని, ఆయిల్ ఫామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్టు పేర్కొన్నారు. రైతు రుణమాఫీకి రూ.21 వేల కోట్లను బ్యాంకుల్లో జమ చేసి రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నట్టు తెలిపారు. అలాగే రైతు బీమా ప్రీమియం డబ్బులు ప్రభుత్వం కట్టుతుందని తెలిపారు. అడివి బిడ్డల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ఇన్‌దిరా సౌర గిరి జల వికాస పథకం రూపకల్పన చేసి, రూ.12,600 కోట్లు ఖర్చు పెట్టి ఆరు లక్షల 70 వేల ఎకరాలలో సౌర విద్యుత్తును సాగులో ఉపయోగించాలని ప్రణాళిక చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్షల కోట్లు వడ్డీ రహిత రుణాలుగా ఇస్తూ మానవ వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు చేస్తున్నామని, పరిశ్రమల కోసం ట్రైనింగ్ అందిస్తున్నామని తెలిపారు. మూసీ నదిని పునర్జీవం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు, ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య పారిశ్రామిక అభివృద్ధి కోసం వివిధ క్లస్టర్ల ఏర్పాట్లపై ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు.

## కాళేశ్వరం కమిషన్ వ్యవహారం
## మరోమారు కెసిఆర్‌తో హరీష్ మంతనాలు

మొదటి పేజీ తరువాయి...

కమిషన్ విచారించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం అవినీతి వ్యవహారంలో కమిషన్ నోటీసులు పంపింది. జూన్ 5వ తేది లోపు కమిషన్ ఎదుట హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌కు కూడా కాళేశ్వరం కమిషన్ నోటీసులు పంపింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌తో ఎర్రవల్లి ఫాం హౌస్‌లో హరీష్‌రావు భేటీ అయ్యారని అంటున్నారు.

## మూడు రోజుల పాటు వర్షాలు

మొదటి పేజీ తరువాయి...

భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు రుతుపవనాల విస్తరణకు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ స్పష్టం చేస్తోంది. రుతుపవనాలు ప్రస్తుతం దక్షిణ అరేబియా సముద్రం, బంగాళాఖాతంలోని కొమోరిన్, మాల్దీవుల వరకూ విస్తరించినట్టు వెల్లడించింది. త్వరలోనే లక్షద్వీప్ వరకూ ఇవి విస్తరించి కేరళ తీరాన్ని కూడా తాకే అవకాశముందని ఐఎండీ స్పష్టం చేసింది. కొనసాగుతోన్న ఉపరితల ఆవర్తనం: మరోవైపు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర కర్ణాటక, గోవా మీదుగా కోస్తాంధ్ర వరకూ ఒక ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీనికి అనుబందంగా ఇదే ప్రాంతంపై సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తువరకూ ఉపరితల ద్రోణి ఆవరించి ఉందని అమరావతిలోని వాతావరణ విభాగం తెలియచేసింది. ఏపీతో పాటు దక్షిణ తెలంగాణా వరకూ మరో ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోందని స్పష్టం చేసింది. వీటి ప్రభావంతో రాగల మూడు రోజుల పాటు కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణాల్లో వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్టు తెలియచేసింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి కారణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలపై దట్టమైన మేఘాలు ఆవరించి ఉన్నాయి. ప్రస్తుతం చాలా చోట్ల మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నట్టు వాతావరణ విభాగం తెలియచేసింది. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఉరుములు, పిడుగులతో కూడిన జల్లులు కురిసే సూచన ఉన్నట్టు తెలియచేసింది. చాలా చోట్ల గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్టు వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు ఆకాశం మేఘావృతం కావటం, వర్షాల కారణంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా దిగివచ్చాయి. మరో మూడు నాలుగు రోజుల పాటు వర్షాలు కొనసాగే సూచనలు ఉన్నట్టు ఐఎండీ తెలిపింది. అదేవిధంగా బుధవారం రాత్రి 7 గంటల సమయానికి అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో 52 మి.మీ, నర్సీపట్నంలో 50 మి.మీ, గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో 48 మి.మీ వర్షపాతం నమోదైంది.

## సీఎం హెూదాలో
## నాంపల్లి కోర్టుకు రేవంత్ రెడ్డి

**నాంపల్లి మనోరంజన్ కోర్టులో హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి**

**ముఖ్యమంత్రి హెూదాలో రెండోసారి కోర్టుకు**

**ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని బేగంబజార్, నల్గొండ, మెదక్ పీఎస్‌లలో గతంలో కేసులు నమోదు**



హైదరాబాద్, మే 22 (ప్రభాత ఉదయం): ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించారంటూ నమోదైన కేసుల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి నాంపల్లి మనోరంజన్ కోర్టుకు హాజరయ్యారు. పీసీసీ చీఫ్‌గా ఉన్న టైంలో ఆయన చేసిన వ్యాఖ్యలు, నిబంధనల ఉల్లంఘనలపై అప్పట్లో నల్గొండ టూటౌన్, మెదక్ జిల్లాలోని కౌడిపల్లి, బేగంబజార్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. విచారాణలో భాగంగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హెూదాలో రెండోసారి కోర్టుకు హాజరయ్యారు. సంబంధం లేని కేసుల్లో ఇరికించారు : మూడు కేసుల్లో వ్యక్తిగతంగా హాజరు కావాలని గతంలో కోర్టు ఆదేశించడంతో ఫిబ్రవరి 20న సీఎం హూదాలో మొదటిసారి కోర్టుకు హాజరయ్యారు. న్యాయస్థానం అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ తాను ఎలాంటి నేరం చేయలేదని, సంబంధం లేని కేసుల్లో ఇరికించారని రేవంత్ చెప్పారు. ఈ మేరకు న్యాయస్థానం సీఎం రేవంత్‌రెడ్డి వాంగ్మూలం నమోదు చేసింది. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని పీసీసీ లీగల్‌సెల్ వైస్ చైర్మన్ తిరుపతివర్మ పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ ఫ్యామిలీలో
# భగ్గుమన్న విభేదాలు

మొదటి పేజీ తరువాయి...



ఆ పార్టీపై ఇంకా బలంగా మాట్లాడాల్సిందని కవిత అభిప్రాయపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటారేమో అనే చర్చ మొదలైందన్నారు. తాను సఫర్ అయ్యాను కదా.. బహుశా అందుకని కావొచ్చు అని కవిత తన లేఖలో పేర్కొన్నారు. బీజేపీని ఇంకొంచెం టార్గెట్ చేయాల్సిందని కవిత తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. కాంగ్రెస్‌పై గ్రాస్‌రూట్స్‌లో నమ్మకం పోయిందన్న కవిత.. బీజేపీ ఆల్టర్‌నేటివ్ అనే ఆలోచనను మన కేడర్ చెబుతోందన్నారు. 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనం పోటీ చేయకుండా.. బీజేపీకి హెల్ప్ చేశామనే మెసేజ్ కాంగ్రెస్ బలంగా తీసుకెళ్లింది. కేసీఆర్ యాక్సెస్ దొరకడం లేదని, సెలెక్టివ్ యాక్సెస్ అని జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్లు, ఎమ్మెల్యే స్థాయి నేతలు బాధపడుతున్నారు. అందరికి అందుబాటులో ఉండేలా ప్రయత్నించండి అంటూ కూడా సూచనలు చేశారు. వరంగల్ సభలో ఉద్యమ నేతలకు సరైన ప్రాధాన్యం దక్కలేదు. 2001 నుంచి మీతో ఉన్నవారికి మాట్లాడే అవకాశం ఇస్తే బావుండేది. పాత ఇన్‌చార్జ్‌లకే బాధ్యతలు ఇవ్వడం కూడా కేడర్‌కు నచ్చలేదు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్నవారికి.. నేరుగా పార్టీ ఆఫీసు నుంచే బీ ఫామ్స్ ఇవ్వాలి. వరంగల్ సభలో ఉర్దూలో మాట్లాడలేదు, వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం అంశాన్ని విస్మరించారు.' అని కవిత తన లేఖలో సంచలన అంశాలను ప్రస్తావించారు. వాస్తవానికి కవిత అమెరికాకు వెళ్లడానికి ముందే కేసీఆర్‌కు లేఖ రాసినట్లు కాంగ్రెస్ నేత సామ రామ్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఈ అంశాన్ని హైలెట్ చేశారు. ఇప్పుడు ఆ లేఖ వ్యవహారం నిజమని తేలింది. లేఖలో పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే సామ చెప్పినట్లుగా కేసీఆర్ ఫ్యామిలీలో ఏదో నడుస్తోందనే అనుమానం మరింత బలపడుతోంది. అంతా కెటిఆర్ పెత్తనం సాగుతోందని, కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇకపోతే ఫ్యామిలీలో కెసిఆర్‌ను పక్కన పెట్టారని, కెటిఆర్ అంతా తానై కెసిఆర్‌ను కూడా పట్టించుకోవడం లేదన్న పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వాదనలకు కూడా బలం చేకూరింది.

## రాష్ట్రంలో అందుబాటులోకి 3 అమృత్ భారత్ స్టేషన్లు




మొదటి పేజీ తరువాయి...

దాదాపు రూ.2 వేల 750 కోట్లతో పునరాభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయి. పూర్తిగా మహిళా ఉద్యోగులతో బేగంపేట రైల్వే స్టేషన్ : అత్యాధునిక సౌకర్యాలతో ఇప్పటికే తెలంగాణలో మూడు స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. ఇందులో బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లు ఉండగా, బేగంపేట రైల్వేస్టేషన్ పూర్తిగా మహిళా ఉద్యోగులతో నడవనుండటం విశేషం. పునరాభివృద్ధి పనులు జరుగుతున్న అన్ని రైల్వేస్టేషన్లలో ఆయా ప్రాంతాల్లోని సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ముఖద్వారం, స్టేషన్ ప్రధాన భవనాల నిర్మాణం సాగుతోంది. అంతేకాకుండా స్టేషన్ లోపల ప్రయాణికులకు అనువుగా ఫుట్‌పాత్‌లు, విశాలమైన ఓవర్ బ్రిడ్జిలు, లిఫ్ట్‌లు, ఎస్కలేటర్లు, వెయిటింగ్ హాల్స్, బుకింగ్ ఆఫీస్, టాయిలెట్ల నిర్మాణం, సైనేజ్ బోర్డుల ఏర్పాటు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లకు అమృత్ భారత్ రైల్వేస్టేషన్ల కింద భారీగా బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో సికింద్రాబాద్ స్టేషన్‌కు రూ.699.77 కోట్లు, కాచిగూడకు రూ.424.29 కోట్లు, లింగంపల్లి స్టేషన్‌కు రూ.310.38 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. ఆదిలాబాద్, బాసర, కాజీపేట్, జనగామ, వికారాబాద్, మహబూబాబాద్, మహబూబ్‌నగర్ సహా రాష్ట్రంలోని అనేక స్టేషన్లలో పెద్ద ఎత్తున ప్రగతి పనులు చేపడుతున్నారు.



## అకాల వర్షానికి నీటి పాలైన ధాన్యం

**అన్నదాతలను ఆదుకోవాలని ఆవేదన**

వరంగల్ మే 22, (ప్రభాత ఉదయం బ్యూరో) ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు కల్లాలలో ఉన్న ధాన్యం తడిసి ముద్ద అయిపోయింది. వంట చేతికి వచ్చిన సమయంలోనే భారీ వర్షాలు రావడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచిపోవడంతో రైతుల అనేక ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యంపై కార్పెట్లు కప్పినప్పటికీ వర్షం తీవ్రంగా రావడంతో వర్ష ప్రభావం తో నీటిలో ధాన్యం కొట్టుకపోయింది. రైతులు ధాన్యాన్నిఆపుకోవడానికి ప్రయత్నించిన ఫలితం దక్కలేదు. పండించిన పంట నీటి పాలు కావడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు

## ఈడీ అన్ని లిమిట్స్ దాటుతోంది

మొదటి పేజీ తరువాయి...

విషయంలో రాష్ట్ర ప్రభుత్వం 2014-2021 మధ్య 41 ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేసిందని అన్నారు. 2025లో ఈడీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంపై దాడులు చేసిందని, అన్ని ఫోన్‌లను తీసుకొని క్లోన్ చేశారని సిబల్ పేర్కొన్నారు. ఈ క్రమంలో స్పదించిన సీజేఐ, "ఈడీ వ్యక్తులపై కేసు నమోదు చేయొచ్చు. కానీ ఒక కార్పొరేషన్‌పై క్రిమినల్ కేసు ఎందుకు" అని అడిగారు. అనంతరం ఈడీ అన్ని పరిమితులను దాటుతోందన్నారు. రాష్ట్రం ఇప్పటికే అధికారులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిందని, వారిపై చర్యలు తీసుకుంటున్నారని సీజేఐ అన్నారు. ఈడీ అనవసరంగా(ఇలా ఎందుకు చేయాలి), ముందస్తు నేరం ఎక్కడ ఉంది ఇందులో అని సీజేఐ ప్రశ్నించారు. ఈ మేరకు గూూహీూజ దాఖలు చేసిన పిటిషన్‌పై నోటీసులు జారీ చేయాలని ధర్మాసనం నిర్ణయించింది. ఈ విషయంలో ఈడీ సమాధానం దాఖలు చేయాలని చెప్పింది. ఈ పిటిషన్‌పై విచారణ సెలవుల తర్వాత చేస్తామని ధర్మాసనం పేర్కొంది. ఈడీ తరఫున వాదిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు, తాము(ఈడీ) ఏ తప్పు చేయలేదని ధర్మాసనానికి చెప్పారు. రూ.1000 కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. లెక్కలో లేని నగదు సృష్టించారని చెప్పారు. ఈ సమాచారాన్ని అపిడవిట్‌లో సమర్పించడానికి కోర్టును రాజు అనుమతి రోరారు.



## కాలనీలు ముంపునకు గురి కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించిన ఎమ్మెల్యే కె ర్ నాగరాజు

వరంగల్ మే 22, (ప్రభాత ఉదయం బ్యూరో) వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా కాలనీలు ముంపునకు గురికాకుండా చర్యలు చేపట్టాలనీ ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56 వ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ నాలా పోచమ్మ గుడి ప్రాంతం గోపాల్ పూర్ చెరువు తో పాటు 55 వ డివిజన్ పరిధిలోని నక్షత్ర కాలనీ ప్రాంతాల్లో నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్షేత్ర స్థాయిలో నాలా ల్లో చేపట్టనున్న పూడికతీత ప్రక్రియను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ పరిధిలోని నాలాలలో పూడిక తొలగింపు ప్రక్రియ చేపట్టి వేగవంతంగా పూర్తిచేయాలని జవహర్ నగర్ పోచమ్మ గుడి ప్రాంతంలో గల నాలాపై భాగం లో ఫుట్ ఓవర్ బ్రీడ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు.గోపాల్ పూర్ చెరువు ప్రాంతం లో పర్యటించిన క్రమం లో ఆ ప్రాంతం లో జంగిల్ క్లియరెన్స్ చేసి చెట్లు నాటాలన్నారు. హైడ్రా తరహాలో నగరం లో వాడ్రా రానుందని తదుపరి ఎఫ్ టి ఎల్ జోన్ లోని ప్రాంతాలను గుర్తించి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ తరపున డిసిల్టింగ్ చేపట్టి శానిటేషన్ వారిచే శుభ్రం చేయించడం జరుగుతుందని స్థానికుల కోరిక మేరకు అనంతరం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామన్నారు. 55 వ డివిజన్ నక్షత్ర కాలనీ లో పర్యటించే క్రమం లో స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్ ల దృష్టికి తీసుకురాగా స్పందించిన ఇరువురు కాలనీ వాదులు ఐక్యం గా ఉండాలని వీరి కోరిక మేరకు ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తిస్తారని కార్పొరేషన్ నిధులతో డ్రైనేజీ ఏర్పాటు కు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



హైదర్‌గూడలో నల్ల పోచమ్మ దేవాలయం ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



రోడ్డుపై నీళ్లు నిలిచిన దృశ్యాన్ని చూపిస్తున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

# సమస్యల పరిష్కారం కోసం శుభోదయం

### మైలార్ దేవుపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్

రాజేంద్రనగర్,మే22(ప్రభాత ఉదయం) శుభోదయం కార్యక్రమాన్ని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ కురుమ,బీఆర్ఎస్ నాయకులతో కలిసి పద్మశాలిపురంలో నిర్వహించడం జరిగింది. పద్మశాలిపురం,మధువన్ కాలనీ,ఆప్కోకాలనీ హౌసింగ్ బోర్డ్,టిఎన్జీవోఎస్,ఆదర్శకాలనీలో దాదాపుగా 25 నుంచి 30 వేల జనాభా నివసిస్తున్న ఈ కాలనీల అన్నిటికి ఉన్నది ఒకటే స్మశాన వాటిక మాత్రమే..ఎవరన్నా చనిపోతే కనీసం కాళ్లు కడుక్కోవడానికి నీళ్లు లేని పరిస్థితి,కాళ్లు కడుక్కోవాలన్నా బిందెలో నీళ్లు తేవాలన్నా.. స్నానం చేయాలన్న చివరికి ఎముకలు ఏరాలన్న కని నీళ్లే అవసరం,కూర్చోవడానికి దేవుడే దిక్కు సరిగ్గా నిలబడడానికి కూడా లేని పరిస్థితి,తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా స్వర్గ ధామం పేరు మీద ఎంతో సుందరంగా స్మశాన వాటికలు నిర్మిస్తే మైలార్ దేవ్ పల్లి డివిజన్లలో మాత్రం దానికి విరుద్ధంగా శవాన్ని స్మశాన వాటికలోనికి తీసుకువెళ్తే శవాలె భయపడే పరిస్థితిలో మైలార్ దేవ్ పల్లిలోని స్మశాన వాటికల పరిస్థితి ఉందన్నారు.మరి రోడ్ల విషయానికొస్తే ఇక్కడ చూసిన స్విమ్మింగ్ పూల్ ని తలపించేలా రోడ్లు తయారయ్యాయి.20 సంవత్సరాల క్రితం సబితా ఇంద్రారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు వేయించిన రోడ్లే,డ్రైనేజ్ పైపు లైన్ లే.. కనీసం నాయకులు ఆరోడ్లని మరమ్మత్తులు చేయించలేని పరిస్థితి మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో ఉందన్నారు.ప్రజలు ఇలాంటి నాయకులను మనము ఎన్నుకున్నదని ఛీకొడుతున్నా పరిస్థితి..ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు పద్మశాలిపురం చుట్టు పక్కల ఉన్న కాలనీలో రోడ్లను మరమ్మత్తు చేయించి స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించగలరని బస్తీవాసులు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్,ఎన్ రాము యాదవ్,రాజేష్ యాదవ్,సూర్యం,చిరంజీవి,జగదీష్,అరుణ్ ముదిరాజ్,సురేష్ ముదిరాజ్,జి.రాజు,అశోక్ కుమార్,వెంకటరమణ,ఉప్పల్ శ్రీను, భగవాన్ దాస్,భాస్కర్, ఈశ్వర్, వెంకటేష్, కార్తీక్,మల్లేష్ ముదిరాజ్, భూదేవి, సరిత,మహేష్,స్వరూప,రమేష్,రాజ్ కుమార్,ప్రవీణ్,సన్నీ,అశోక్,రాఘవేందర్, పాండు, నరేష్,బస్తీవాసులు బిఆర్ఎస్ నాయకులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాహితమే ప్రభుత్వ లక్ష్యం





### ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్
### కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి నాయకుల సమావేశం

రాజేంద్రనగర్,మే22(ప్రభాత ఉదయం) ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులపై ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. మైలారదేవులపల్లి డివిజన్ దుర్గానగర్ లోని దుర్గా కన్వెన్షన్ హాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,చల్లా నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలన్నారు.కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో మాదిరిగా మండలాల్లో పార్టీ ఓట్ల శాతం పెంపునకు కృషి చేయాలన్నారు. కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు.అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా కొత్త పాత తేడా లేకుండా పార్టీకి కష్టపడి పని చేసే వాళ్లకి గుర్తించి పార్టీలో మంచి స్థానం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, టిపిసిసి రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ ధారాసింగ్,మండల పార్టీ అధ్యక్షులు, డివిజన్ పార్టీ అధ్యక్షులు,మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, ఎస్టీ,ఎస్సీ,బీసీ,మైనారిటీ,మహిళ విభాగాల నాయకులు,యువజన కాంగ్రెస్ అండ్ ఎన్ఎస్ యుఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జలమండలి ఎండి అశోక్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

# భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కరించండి

### రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్,మే22(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ నియోజకవర్గం జిహెచ్ఎంసి సర్కిల్ 11 సంబంధించిన మైలార్ దేవులపల్లి డివిజన్ కాటేదాన్ సెక్షన్ అత్తాపూర్ డివిజన్ సంబంధించిన పలు ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో మరికొన్ని చోట్ల దెబ్బ తినడంతో డివిజన్లో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వారి సమస్యలు తీర్చలేకపోతున్నామని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వినిపించుకోవడంతో తక్షణమే స్పందించిన ఎంపీ ఢిల్లీ పార్లమెంట్ సమావేశాల్లో ఉన్నందున అందుబాటులో లేకపోవడంతో జలమండలి సాంక్షన్ పనుల కోసం తన కార్యాలయం నుంచి నియోజకవర్గానికి సంబంధించిన డివిజన్లో మంజూరు పనుల విన్నప ప్రతి బాధిక సంబంధించిన పత్రాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని ఖైరతాబాద్ జలమండలి ఎండీ అశోక్ రెడ్డికి అందజేయడం జరిగింది.అనంతరం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఫోన్లో ఎండీకి వివరాలు తెలుపుతూ ప్రత్యేక చొరవ తీసుకొని పనులు శాంక్షన్ చేయవలసిందిగా కోరడం జరిగింది.ఈ సందర్భంగా ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులు ఎస్టిమేషన్ ఐ పనులు మంజూరు కాకపోవడం పనులు పెండింగ్ పడడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చొరవ తీసుకొని పనులు మంజూరు చేయవలసిందిగా వినిపించడం జరిగింది.సానుకూలంగా స్పందించిన ఎండీ వీలైనంత త్వరగా పనులను మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మొంద్ర కొమరయ్య,జయనంద్ రెడ్డి సుమన్ తదితరులు పాల్గొన్నారు.



### పర్స సత్యనారాయణకు
# నివాళులు అర్పించిన సిఐటియు నాయకులు

రాజేంద్రనగర్,మే22(ప్రభాత ఉదయం) సిఐటియు రాజేంద్రనగర్ భావన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బచ్చలకూర స్వామి అధ్యక్షతన పర్స సత్యనారాయణ వర్ధంతి కాటేదాన్ చౌరస్తాలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు,రాజేంద్రనగర్ మండలం కార్యదర్శి జాజాల రుద్రకుమార్ హాజరై ఆయన మాట్లాడుతూ...అతని కర్తవ్యం అనేక మలుపులు తిరిగిన బోధించినట్టుగా రాజకీయ భూగోళ శాస్త్రవేత్త పాఠశాలలని అన్ని స్థానాలలో ఎవరు చెప్పలేనంతగా ఇతను కార్మిక వర్గ చైతన్యం చేశాడు.వయసుతో పని లేకుండా టైం లేకుండా పనిచేస్తున్న సమయంలో పర్స సత్యనారాయణ అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ శిక్షణ పొందుతూ కార్మికులందరికీ సింగరేణి,అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని ధర్నాలు,చేస్తూ యువకులను నిరుపేదలను ఎప్పటికప్పుడు ప్రపంచ పరిణామాలు కార్మికులకు తెలియజేస్తూ చైతన్య పరిచే వక్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా సత్తనపల్లి తాలూకా కమ్మ పాడు గ్రామంలో వెంకటమ్మ రాజులకు జన్మించి నాలుగో తరగతి చదువుకొని తర్వాత తెనాలిలో 1937 వరకు అక్కడే చదువుకున్నాడు.గుంటూరులో విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ సహకారంతో చదువుకున్నాడు.పై చదువులు ఉదయం లేచి ఇంటింటికి పేపరు వేసేవాడు.1943 సంవత్సరంలో సింగరేణి కంపెనీలో ఉద్యోగంలో చేరాడు 1946వ సంవత్సరం వరకు పనిచేశారు.కార్మికులతో దగ్గర సంబంధం ఏర్పాటు చేసుకొని అప్పుడు ఉన్నటువంటి శేషగిరి రావు,ట్రేడ్ యూనియన్ నాయకుడు చూపు పర్స సత్యనారాయణపై పడింది.కార్మికుల సమస్యలపై పోరాడుతున్న పర్సని సింగరేణి సంస్థ ఉద్యోగం నుండి తొలగించింది.అప్పుడు నాలువేల మందితో హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.యజమాన్యానికి దిక్కుతోచక తిరిగి ఆయనని ఉద్యోగంలోకి తీసుకోవడం జరిగింది పోరాట ఫలితంగా అలా తన ఉనికిని కాపాడుకుంటూ కార్మికుల శ్రేయస్ కోసం పనిచేసినటువంటి కార్మిక ఉద్యమ నిర్మాత ఆదర్శ నేత అమరజీవి కామ్రేడ్స్ పర్స సత్యనారాయణ పదవ వర్ధంతి నేడు సిఐటియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉద్యమ నిర్మాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు సింగరేణి గని అని ఆయనను పిలుస్తారు.ఆయనను స్మరించుకుంటూ నిరంతరం కార్మికులు తమ సమస్యల పైన అధ్యయం చేస్తూ పోరాడుతున్న హక్కులను సాధించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శాంతి కిరణ్,కాటేదాన్ ఇండస్ట్రీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎండి ఫయాజ్,అజయ్,చెన్నయ్య,ప్రవీణ్,సచిన్,శ్రీనివాస్,టి వెంకటేష్ గౌడ్,శశికాంత్,దత్తు,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యరెడ్డి వర్మ ఆశయాలను కొనసాగించాలి

### జలమండలి ఎండీ అశోక్ రెడ్డి.. జలమండలిలో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి

రాజేంద్రనగర్,మే22 (ప్రభాత ఉదయం) ప్రముఖ సంఘ సంస్కర్త,దళిత ఉద్యమ నేత, వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎండీ అశోక్ రెడ్డి హాజరై భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ...ఆది మూలవాసుల చైతన్య వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ అన్నారు.దళిత సంక్షేమం కోసం పాఠశాలలు,వివిధ సంస్థలను స్థాపించి అందరికీ విద్య అందించాలని లక్ష్యంతో హైదరాబాద్ నడిబొడ్డున ఆది హిందూ భవన్ ను ఏర్పాటు చేసిన ఘనత భాగ్యరెడ్డిదని పేర్కొన్నారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయాలను ప్రభుత్వం కొనసాగిస్తూ వారి జయంతి,వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రజలందరూ కూడా భాగ్యరెడ్డి వర్మను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఆనాటి సమాజంలో పేరుకుపోయిన అసమానతలు, దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని పేర్కొన్నారు.బాలికా విద్య కోసం ఆనాడే పరితపించిన మహనీయుడన్నారు.సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా ఆయన రచయితగా, పాత్రికేయుడిగానూ పోరాడారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్లు సుదర్శన్,శ్రీధర్, ఆపరేషన్ డైరెక్టర్-1 అమరేందర్ రెడ్డి,పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్,సీజీఎం,జీఎంలు ఇతర అధికారులు పాల్గొన్నారు.



భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి

# నగరంలో విస్తృతంగా ఫైర్ మాక్ డ్రిల్స్





### అగ్నిమాపక శాఖ చైతన్య కార్యక్రమాలు

రాజేంద్రనగర్, మే 22(ప్రభాత ఉదయం) చార్మినార్ గుల్జార్ హౌస్ లో భారీ అగ్ని ప్రమాదం నేపథ్యంలో అగ్ని మాపకశాఖ అధికారులు ప్రజలను చైతన్య పరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అగ్ని ప్రమాదాల నివారణ కు విస్తృత స్థాయిలో ఫైర్ మాక్ డ్రిల్ లను నిర్వహిస్తున్నారు. చిన్న నిర్లక్ష్యం ఇంత ప్రమాదానికి దారితీస్తుందో ప్రజలకు వివరిస్తున్నారు. ఇందులో భాగంగా రాజేంద్రనగర్ ఫైర్ స్టేషన్ అధికారులు అత్తాపూర్ డివిజన్లోని లక్ష్మీరాం హరన్ అపార్ట్మెంట్లో గురువారం ఫైర్ మాక్ డ్రిల్ ను నిర్వహించారు. అగ్ని మాపక శాఖ అధికారులు శ్రీనివాసు, చంద్ర నాయక్ లు ఇతర సిబ్బందితో కలిసి పెద్ద ఎత్తున మార్క్ డ్రిల్ ను నిర్వహించారు. ఈ మార్క్ డ్రిల్లులో మహిళలు, పిల్లలు, పెద్దలు అన్ని ప్రమాదాల నుంచి ఎలా తప్పించుకోవాలని విషయంపై ప్రాక్టికల్ గా చేసి చూపించారు. ప్రజల అవగాహనతో అప్రమత్తంగా ఉండడంవల్ల ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చు అని రంగారెడ్డి జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ వెల్లడించారు. ప్రజలలో అవగాహన పెంచడానికి అగ్నిమాపక శాఖ తీసుకుంటున్న చర్యల అభినందనీయమని సామాజిక కార్యకర్త లక్ష్మీ రామ్ హరన్ అసోసియేషన్ ప్రతినిధి మేడం మధుసూదన్ అన్నారు.



# తెలుగు టెలివిజన్ కార్మికుల, కళాకారుల సంక్షేమమే మా ధ్యేయం





రాజేంద్రనగర్,మే22(ప్రభాత ఉదయం) అమీర్ పేట్ హైదరాబాద్ తెలుగు టెలివిజన్ , డిజిటల్ మీడియా టెక్నీషియన్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మికుల,కళాకారుల సంక్షేమం,అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తామని శ్రమ దోపిడీని అడ్డుకుంటామని తెలియజేశారు.టీవీ సీరియల్ టెక్నీషియన్స్ వర్కర్స్, కళాకారుల పేమెంట్స్ ఎన్నో నెలలుగా బకాయిలు ఉండి కుటుంబాలతో వారు పడుతున్న కష్ట పరిస్థితిని అర్థం చేసుకొని తెలుగు టెలివిజన్ ప్రొడ్యూసర్స్,తెలుగు టీవీ ఛానల్స్ వారితో సమన్వయం చేసి బకాయి పడ్డ పారితోషికాలని ఇప్పించడానికి చాలా సమావేశాలు,చర్చలు,ప్రయత్నాలు చేసి సఫలీకృతులై విజయవంతంగా టెలివిజన్ టెక్నీషియన్స్,కళాకారులకు వారి పారితోషకాలన్ని ఫెడరేషన్ ద్వారా అందించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ కళాకారుల సీరియల్ పారితోషికాలు బకాయిలు ఉన్నందున అవి రావడానికి సహాయ సహకారాన్ని అందించిన టీవీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ నాని,జనరల్ సెక్రెటరీ విజయ్ కుమార్,ట్రెజరర్ నరేందర్ రెడ్డి లకు,టిఎంటీడి ఆర్టిస్ట్ యూనియన్ ప్రెసిడెంట్ ఏ.రాజశేఖర్,జనరల్ సెక్రెటరీ బి.నూకరాజు,ట్రెజరర్ ఎస్ఆర్ఎస్ ప్రసాద్,జాయింట్ సెక్రెటరీ కే.రామ్మోహన్,పిఆర్ఓ గోంగూర శ్రీనివాసరావు,యూనియన్ కమిటీ ధన్యవాదములు తెలియజేశారు.టీవీ కార్మికుల శ్రమదోపిడిని ఐకమత్యంగా అడ్డుకుంటామని బకాయిలు ఉన్న పారితోషికాలని ఐకమత్యంగా ఉండి పోరాడి సాధించుకుంటామని టీవీ ఫెడరేషన్ తెలియజేయడం జరిగింది.యూనియన్ గౌరవ అధ్యక్షులు బాలిరెడ్డి పృథ్వీరాజ్ మాట్లాడుతూ..తెలుగు సినీ అండ్ టీవి రంగ కార్మికులు,యూనియన్ కళాకారుల హక్కుల కోసం అహర్నిశలు కష్టపడి న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేశారు.



# బాలల సంక్షేమం అందరి బాధ్యత

## చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శివలీల



గద్వాల జిల్లా ప్రతినిధి, మే22 (ప్రభాత ఉదయం) బాలల సంక్షేమంపై అందరూ బాధ్యత తీసుకోవాలని 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శివలీల అన్నారు. గురువారం గద్వాల మండలం చేనుగొనిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ 1098 చైల్డ్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో బాలల సంక్షేమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ శివలీల మాట్లాడుతూ బాలల సంక్షేమం కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అను టోల్ ఫ్రీ నెంబర్ దేశవ్యాప్తంగా పనిచేస్తుందని, 24 గంటలు సేవలు అందించే ఉచిత హెల్ప్ లైన్ నెంబర్ అని అన్నారు. పిల్లలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరగాలని ఆకాంక్షించారు. ఆడపిల్లలపై సోదరభావంతో ఉండాలని అన్నారు. బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2012 గురించి వివరిస్తూ ఈ చ ట్టం బాలలకు రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. బాలల సమస్యల పరిష్కా రం కోసం డయల్ 100, 1098కి ఫోన్ చేయాలని సూచించారు. చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం నేరమని, అలాంటి సమాచారం తమకు అందించాల ని ఆమె కోరారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, మొబైల్ ఫోన్ వారి చేతికి ఇచ్చినట్లయితే దాని ద్వారా పిల్లలు చాలా ప్రమాదాలు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. బాల కార్మికులు గా ఎవరైనా పనిచేస్తున్న కూడా ఆ పిల్లలను రిస్క్యూ చేసి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరచడం జరుగుతుందన్నారు. బాల కార్మిక నిషేధ చట్ట ప్రకారం పనిలో ఉంచుకున్న యజమాని మరియు తల్లిదండ్రులపై కేసు నమోదు అవుతుందన్నారు. అనంతరం మహిళా సాధికారత కేంద్రం నుంచి బేటీ బచావో బేటి పడావో మరియు సుకన్య సమృద్ధి యోజన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ దస్తగిరి, మహిళా సాధికారత సభ్యులు చిట్టెమ్మ, నాగరాజు, డ్రగ్ అడిక్షన్ మెంబర్ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



హనుమాన్ జయంతి శోభయాత్రలో బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి

## కొత్తకోట పట్టణంలో ఆధ్యాత్మిక శోభ

### ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

కొత్తకోట, మే 22(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణ కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం జరిగిన శోభ యాత్రలో దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కొత్తకోట పట్టణ పురవీధుల గుండా కాషాయ జెండాలతో జైశ్రీరామ్ నామస్మరణతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, బజరంగ్దళ్ నాయకులు బిజెపి నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## సిమెంట్ దిమ్మెను తొలగించాలి

కొత్తకోట,మే22(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ చౌరస్తాలో బాబు జగజ్జీవన్ రావ్ విగ్రహం పక్కన ఉన్న రామన్ పాడ్ నుండి వనపర్తి కి వెళ్లే వాటర్ వాల్స్ కొరకు ఏర్పాటుచేసిన సిమెంట్ దిమ్మెను తొలగించాలని కొత్తకోట పట్టణ నాయకులు మున్సిపల్ కమిషనర్ సైదయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌరస్తాలో ఉన్న వాటర్ పైప్ లైన్ దిమ్మె, మరియు కరెంట్ పోల్ వల్ల ట్రాఫిక్ అంతరాయం అవుతుందని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఈ దిమ్మెను తొలగించి ప్రజల సౌకర్యంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి డాక్టర్ పి జె బాబు, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, సుభాష్, నరేందర్ సాగర్, టైలర్ జబ్బార్, అమ్మ పల్లి బాలకృష్ణ, సాయిలు యాదవ్, కృష్ణారెడ్డి, శంకర్ యాదవ్, పాల్గొన్నారు.



## హైదర్ గూడ ప్రణవభక్త సమాజం వార్షికోత్సవం

రాజేంద్రనగర్,మే22(ప్రభాత ఉదయం) ఒక వైపు ప్రణవ భక్త సమాజం శతాబ్ది ఉత్సవాలు..మరో వైపు అట్టహాసంగా శ్రీనల్లపోచమ్మ దేవాలయ ప్రతిష్టఉత్సవాలు..ఇంకో వైపు శ్రీ పోచమ్మ దేవాలయ వార్షికోత్సవం..ఇలా అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్ గూడ (హైందవ నగర్)ఎటు చూసిన ఆధ్యాత్మిక వాతావరణంతో ఆ పరిసరాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి.శ్రీ ప్రణవ భక్త సమాజం ఏకశత పంచోత్తర మహోత్సవాలు ఈ నెల 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. ఇందుకోసం హైదర్ గూడ గాంధీ భవన్ వద్ద భారీ ఏర్పాట్లు చేశారు.శుక్రవారం ఉదయం 8 గంటలకు ధ్వజారోహణం,ప్రవణ పతాకావిష్కరణతో పాటు అంఖడ దీపారాధనతో ఉత్సవాలు మొదలు కానున్నాయి.ఈ సందర్భంగా మహాత్ముల ఉపన్యాసానాలు,దీవ్య ప్రచనములు ఉంటాయని,ప్రణవభక్త సమాజం ఆధ్యక్షుడు మొంద్ర నర్సింహా తెలిపారు.అలాగే ఉదయం 11 గంటల సమయంలో శ్రీ దత్తాత్రేయ ఆ శ్రమ అధి పతులు శ్రీశ్రీ శంకరానందగిరి స్వామి,శ్రీరామ కోటి జపయజ ఆశ్రమం దయానందగిరి స్వామి ప్రవచనములు ఉంటాయని తెలిపారు.రెండవ రోజు శనివారం శ్రీ సుదర్శన శ్రీలక్ష్మీ నరసింహస్వామి హెూమంతో ఆధ్యాతిక కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి.ప్రత్యేకంగా పద్మశ్రీ అవార్డు గ్రహిత,సహస్ర అవధాని డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మ ప్రవచనాలు ఉంటుంది.తిరిగి ఆదివారం గణపతి సహిత రుద్ర హెూమం హర్ణహుతి,హారతి ఉంటాయి. శంకరానందగిరి స్వామి,వీరానంద బ్రహ్మచారి,పరిశుద్ధానందస్వామి ప్రవచనాలు ఉంటాయి.ఆదివారం మధ్యాహ్నం 1 గంటలకు హారతి, శాంతిమంత్రంతో కూడిన పూర్ణహుతితో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా పుర ప్రముఖులు,మహాత్ములకు సన్మానించనున్నట్లు మొంద్ర నర్సింహా తెలిపారు.అనంతరం అన్నదానం కార్యక్రమం ఉంటుందని చెప్పారు.ఈ ఉత్సవాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని భగవత్ కృపకు పాత్రులు కావాలని ప్రణవభక్త సమాజం బాధ్యులు ననివెల్లి కృష్ణ,పుస్తకాల అశోక్,బర్ల మల్లారెడ్డి,కొండమీది హరినాథ్,ఎన్.బి.హరినాథ్,ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి,కొలన్ సుభాష్ రెడ్డి,మ్యాడం రామేశ్వరరావు,కొమురయ్య విజ్ఞప్తి చేశారు.


## ఘనంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి జ్యోతి దంపతుల వివాహ మహోత్సవ వేడుకలు



గద్వాల జిల్లా ప్రతినిధి, మే22(ప్రభాత ఉదయం) గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జ్యోతి దంపతులు వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి వివాహ వార్షికోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రి లో నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా మాజీ కౌన్సిలర్ నరహరి ,శ్రీనివాసులు ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ నందు ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ , మోహన్ రెడ్డి హాజరై వారి చేతులు మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి వడ్డించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందు ధర్మ నాయుడు, బాలాజీ, రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వందే భారత్ రైళ్లను ప్రధాని మోడీ పెద్ద ఎత్తున తీసుకువచ్చారు

### కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ



వరంగల్ మే 22, (ప్రభాత ఉదయం బ్యూరో) వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందే భారత్ రైళ్లను ప్రధానీ మోడీ పెద్ద ఎత్తున తీసుకువచ్చారన్నారు. వందల ఏళ్లుగా వెనకబడి ఉన్న రైల్వే స్టేషన్లకు పునరుద్ధరణ పనులు చేపట్టా రని, భారతీయ రైల్వే లో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రయాణికులకు సౌకర్యాలు సదుపాయాలను కల్పించినట్లు వివరించారు. అనంతరం వరంగల్ ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ తో సమానంగా వరంగల్ ను అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. ప్రధాని మోది చేతుల మీదుగా వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సౌత్ నార్త్ సెంటర్ రైల్వే కి మధ్య ఉన్న కాజీపేట రైల్వే స్టేషన్ ను డివిజన్ గా ప్రకటించాలని కోరారు. 76 కిలోమీటర్లు పరిధిలో రెండవ దశ హైదరాబాద్ మెట్రో నిర్మాణ పనులకు త్వరగా అనుమతులు, నిధులను రిలీజ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నగర మేయర్ పాల్గొన్నారు.



## ఎంఎస్ మక్తాలో డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తాం

### జిఎం హరి శంకర్

సామాజిగూడ,మే22(ప్రభాత ఉదయం) ఎం ఎస్ మక్త లో డ్రైనేజీ సమస్య సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని జలమండలి డివిజన్ 6 జనరల్ మేనేజర్ హరి శంకర్ అన్నారు. గురువారం జలమండలి ఓఅండ్ ఎం డివిజన్-6 పరిధిలోని సోమాజిగూడ ఎంఎస్ మక్తాలో స్థానిక కార్పోరేటర్ తో కలిసి అధికారులు పర్యటించారు.ప్రతి వర్షాకాలానికి వరదనీరు చేరడంతో లోతట్టు ప్రాంతమైన ఎంఎస్ మక్తాలో సరైన సేవరేజ్ అవుట్ లెట్ లేకపోవడంతో వరద నీరు నిలిచి జలమండలి సరఫరా చేస్తున్న పైపుల్లోకి చేరి సప్లై సమయంలో మొదటి 5 నిమిషాలు కొంతమందికి రంగునీరు(వర్షపునీరు) సరఫరా అవుతున్నట్టు ఫిర్యాదులు అందుకున్నారు.ఈ నేపథ్యంలో డివిజన్ 6 జనరల్ మేనేజర్ హరిశంకర్ కార్పోరేటర్ తో కలిసి ఈ ప్రాంతం ఇరుకైన సందులు ఉండడంతో ఎయిర్ టెక్ వాహనం వెళ్ళే వీలులేని ప్రాంతం కావడంతో డీ సిల్టింగ్ పనులు ఆలస్యం అవుతున్న కారణంగా ఈ సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. అయినా ఎప్పటికప్పుడు సేవరేజ్ లైన్లలో పూటికతీత పనులు చేపట్టి సమస్యలను అధిగమిస్తామని చెప్పారు.

## కాజీపేట జంక్షన్‌ను డివిజన్‌గా ప్రకటించాలి

### వరంగల్ ఎంపీ కడియం కావ్య

**కాజీపేట ను మల్టీ మోడల్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేయాలి**

**కాజీపేట బస్టాండ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**కాకతీయ చారిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ ను ఏర్పాటు**

**వరంగల్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభోత్సవ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**



వరంగల్ మే 22, (ప్రభాత ఉదయం బ్యూరో) ఉత్తర, దక్షిణ భారతానికి ముఖద్వారంగా, రాష్ట్రంలో రెండో అతి పెద్ద రైల్వే జంక్షన్ అయిన కాజీపేట జంక్షన్ ను రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం వరంగల్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభోత్సవ కార్యమానికి కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలసి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ ఈ రోజు వరంగల్ ప్రజలకు ఒక శుభదినం అన్నారు. కాకతీయ చారిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. .ఇది నిత్యం ఇక్కడ రాకపోకలు సాగించే వేలాది మంది ప్రయాణికులకు మౌలిక వసతుల కల్పనతో పాటు, ఆహ్లాదాన్ని పంచుతుందన్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ లో ప్రధానంగా ఎస్కలేటర్లు, విశాలమైన పాద చారుల వంతెన, కళాత్మక శిల్పాలు, విశాలమైన ప్రాంగణం ఇతర వసతులు కల్పించడం జరిగిందన్నారు. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగంగా కాజీపేట రైల్వే స్టేషన్ లో ప్రస్తుతం 40 శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయి అన్నారు. త్వరితగతిన పనులు పూర్తచేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావలన్నారు. కాజీపేట ను మల్టీ మోడల్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేయాలని కోరారు. ఫాతీమ ఆర్ఓబి కాజీపేట బస్టాండ్ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, రైల్వే అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఏఈఓ భరత్ సింహ్మా

గద్వాల జిల్లా ప్రతినిధి, మే22(ప్రభాత ఉదయం)నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తం గా ఉండాలని చింతలకుంట వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ సింహ్మా సూచించారు. గురువారం కేటిదొడ్డి మండలం చింతలకుంట రైతువేధికలో నకలీ విత్తనాల పట్ల తీసుకునే జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈఓ భరత్ సింహ్మా మాట్లాడుతూరైతులు విత్తనాల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకొని అధికారుల సూచనల మేరకు పంటలను సాగుచేయాలని అన్నారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు పంట కాలం ముగిసే వరకు విత్తనాల రసీదులను, ఖాళీ ప్యాకెట్లను, పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాల పట్ల అధికారులకు సమాచారం అందించాలన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608